
# వేగంగా కదలండి.. మార్పు చూపండి

భీమవరం-నవభూమి 'గోదావరి పుష్క రాలు వస్తున్నాయి. తగు ఏర్పాట్లకు సిద్ధంగా ఉం డండి. టూరిజంతోపాటు ఆక్వా కల్చర్‌ను అభివృద్ధి చేయాలి. మత్స్యకారులను ఇందులో భాగస్వామ్యం చేయాలి. గోదావరి జిల్లాలో పాడి పరిశ్రమ మరిం త పెరగాలి. పశువైద్యశాలల మరమ్మతులు, డిస్పె న్సరీల అభివృద్ధికి నిధులిస్తాం. రోడ్ల అభివృద్ధికి సీ కేటగిరి కింద నిధుల మంజూరు చేస్తాం. అధికార యంత్రాంగం వేగంగా కదలి.. మార్పు చూపించా లి' అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా రెండో రోజై న బుధవారం కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అవసరాలు, పురోగతి, ఇతరత్రా అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరిం చారు. జిల్లా ప్రణాళికలో ముఖ్యాంశాలు..వ్యవసాయంపై దృష్టి : కలెక్టర్‌జిల్లాలో రూ.29,680 కోట్ల రుణ సదుపాయం అందించేందుకు నిర్ణయించగా వీటిలో 50 శాతం వ్యవసాయ రంగానికి, 50 శాతం మహి ళా పారిశ్రామికీకరణ, సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల ఏర్పాటు, ఎగుమతి, విద్య, హౌసింగ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్‌లకు రుణాలు అందిస్తాం.పశ్చిమలో సాగు సమగ్రాభివృద్ధికి సుస్థిర అభి వృద్ధి ప్రణాళిక రూపొందించాం. జిల్లాలో ఇటు వ్యవసాయం, ఉద్యాన సాగు కోసం కొత్త రకాల వంగడాలు వేయనున్నాం. బ్యాంకింగ్, వ్యవసా య



ఉద్యాన రంగాలపై దృష్టి సారించాం.జిల్లాలో తీర ప్రాంతం వెంబడి నిర్మించిన 216 జాతీయ రహదారిని నాలుగు లైన్లగా అభివృద్ధి చేస్తున్నాం. దీనికి సంబంధించిన సర్వే సాగుతోంది.'

## టైలరింగ్‌లో ఎస్సీ మహిళలకు ఉచిత శిక్షణ



**మాడుగుల మార్చి 27 నవభూమి** :మాడుగుల : అనకాపల్లి జిల్లా లో ఎస్సీ మహిళలకు టైలరింగ్ శిక్షణ ఉచితంగా ఇవ్వనున్నట్లు ఎంపిడిఓ కె.అప్పారావు గురువారం తెలిపారు.వచ్చే నెల మొదటి వారంలో జిల్లాలోని మాకవరపాలెం లో ఎస్సీ కార్పొరేషన్ , ఎన్ ఏ సి ఆద్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులు18 నుంచి 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. అలాగే 10 వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రామసింగవరం గ్రామ ఉప సర్పంచ్ గా బండారు రమేష్ ఏకగ్రీవ ఎన్నిక



**దెందులూరు మార్చి 27 నవభూమి**:ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంపెదవేగి మండలం రామసింగవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం జరిగింది,రామసింగవారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా బండారు రమేష్ ఎన్నికయ్యారు,రమేష్ ఉప సర్పంచ్ గా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ ఎన్నికల అధికారి షరీఫ్ తెలిపారు, ఈ మేరకు గ్రామ సర్పంచ్ అడపా నాగ వెంకట శ్రీనివాస్ ,గ్రామ కార్యదర్శి సి హెచ్ వెంకటేశ్వరరావు చేతుల మీదగా షరీఫ్ ఉప సర్పంచ్ రమేష్ కి అధికారిక ధ్రువ పత్రాన్ని అందించారు,ఈకార్య క్రమం లో అడపా రాఘవ తదితరులు పాల్గొన్నారు.


## కొండలరావు పాలెం గ్రామ ఉప సర్పంచిగా కాట్రు దివ్య ఏకగ్రీవ ఎన్నిక



**దెందులూరు మార్చి 27 నవభూమి** :దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలంకొండలరావు పాలెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా కాట్రు దివ్య ఎన్నికయ్యారు. బుధవారం పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పాలడుగు పెదబాబు ఆధ్వర్యంలో కొండలరావు పాలెం గ్రామ పంచాయతీ ఉపసర్పంచిగా ఎన్నికైన కాట్రు దివ్యకు ఎన్నికల అధికారి చేతుల మీదుగా ధ్రువ పత్రం ను ఎన్నికల అధికారుల నుండి అందుకుంటున్నారు.

## దెందులూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా బర్నాల అప్పారావు ఏకగ్రీవ ఎన్నిక





**దెందులూరు మార్చి 27 నవభూమి** :నియోజవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బర్నాల అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం దెందులూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. పంచాయతీ బోర్డు మెంబర్ల ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి మరియు దెందులూరు మండల పిఓపిఆర్డి సూర్య కుమార్. పంచాయతీ కార్యదర్శి స్టాలిన్ బాబు ఆధ్వర్యంలో దెందులూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వార్డ్ మెంబర్ గా ఉన్న బర్నాల అప్పారావును దెందులూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దెందులూరు క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్. ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం. ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్. టిడిపి సీనియర్ నాయకులు సంపంగి వేణుగోపాల తిలక్. కొలుసు నాని బాబు. పంచాయతీ వార్డ్ మెంబర్ బాలకృష్ణ (బాలు). దాసే శ్రీను. పంచాయతీ వార్డు మెంబర్ మురళీకృష్ణ తదితరులు అప్పారావును అభినందించారు.

## న్యాయవాదులు విధుల బహిష్కరణ

**ఆమదాలవలస-నవభూమి):** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదు లు బుధవారం వి ధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మీభాయ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మారుతీనగర్ ప్రాంతానికి చెందిన న్యాయవాదిని అతి దారుణంగా దస్తగిరి అనే వ్యక్తి కత్తులతో దాడి చేసి హత్యచేయ డాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ హత్యకు నిరసనగా ఒక రోజు కోర్టు విధులను బహిష్కరిస్తూ కోర్టు ఆవర ణలో నిరసన చేపట్టారు. న్యాయవాదులు పీవీ నరసింహం, సాధు ధనుంజయరావు, తమ్మినేని అన్నమనాయుడు, వాడవలస రాజేశ్వరరావు, సనపల ప్రసాద్, గరుగుపల్లి వెంకటరావు పాల్గొన్నారు.

# కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

◆ కొల్లేరు ప్రజల పక్షాన లోక్‌సభలో గళం విప్పిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

◆ కేంద్ర ప్రభుత్వానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి



**దెందులూరు మార్చి 27 నవభూమి** :కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ద్వారా అక్కడ నివసిస్తున్న ప్రజలకు భరోసా కల్పించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కొల్లేరు ప్రజల పక్షాన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం లోక్ సభలో గళం విప్పారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కొల్లేరు ప్రాంతంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు దీర్ఘకాలికంగా జీవనం సాగిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కొల్లేరు సరస్సు ప్రముఖ పర్యాటక ప్రాంతంగా ఉందని, ఇక్కడికి దేశ విదేశాల నుంచి వచ్చే పక్షులను చూసేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆసక్తి చూపుతారని ఎంపీ మహేష్ కుమార్ ప్రస్తావించారు. కొల్లేరు ప్రాంతానికి హద్దులు నిర్ణయించాలని, ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో నిర్దేశించిన పరిమితులు ఈ ప్రాంత రైతులు, ప్రజలపై తీవ్ర ప్రభావం చూపించిందని, సన్న, చిన్నకారు రైతులు సుమారు 21 వేల ఎకరాల భూములు కోల్పోతున్నారని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొల్లేరు ప్రజలు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్న విషయాన్ని ఎంపీ మహేష్ కుమార్ ప్రస్తావించారు. కొల్లేరు సమస్య తరచూ సుప్రీంకోర్టులో విచారణకు వస్తున్నా, ఇక్కడి ప్రజలు, రైతుల వ్యక్తిగత సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎంపీ మహేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ పునరావృతం అవుతున్న కొల్లేరు సమస్య వల్ల ఇక్కడి ప్రజలు మనుగడ సాగించడం ప్రశ్నార్థకంగా మారిందని, ఇదే కొనసాగితే వలసలు వెళ్లే పరిస్థితి తలెత్తుతుందని ఎంపీ మహేష్ కుమార్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర అటవీ శాఖ మంత్రి జోక్యం చేసుకొని కొల్లేరు ప్రజల దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభ్యర్థించారు.

### చట్టపరమైన సూత్రాలు సహజ న్యాయానికి

# కట్టుబడే రీసర్వే ప్రక్రియ

◆ జెసి టి.నిశాంతి



**అమలాపురం మార్చ్ 27.( నవభూమి ప్రతినిధి .)** :రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన రీసర్వే ప్రక్రియ చట్టపరమైన సూత్రాలు, సహజ న్యా యానికి కట్టుబడి నిర్వహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి తాసిల్దార్లు ఉప తాసిల్దార్లు సర్వేయర్లు వీఆర్వోలకు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని మూడు డివిజన్లకు చెందిన తాసిల్దార్లు ఉప తాసిల్దా ర్లు మండల గ్రామ సర్వే యర్లు వీఆర్వోలతో రీసర్వే పై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పైలెట్ కార్యక్రమం దాదాపుగా పూర్తిగా వస్తుందని రెండవ దశలో ప్రతి మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేసి సర్వే నిర్వహించాలని జా యింట్ కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణలో పైలెట్ గ్రామా లలో క్షేత్రస్థాయిలో ఉత్ప న్నమైన సమస్యలు దిద్దుబాటు, వెబ్ లాండ్ మొబైల్ అప్లికేషన్ డేటా ఎంట్రీ, రీ సర్వే సమయ పాలన దిశగా రెండో విడత సర్వే నిర్వహణ, ఉప తాసిల్దా ర్లు లేవనెత్తిన సమస్యలు, , సబ్ డివిజన్, ఆక్వా చెరువులతో జాయింట్ ఎల్పిఎం రూపకల్పన ఇత్యాది అంశాలపై శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. రీ సర్వే ఉద్దేశ్యాన్ని భూ యాజమాన్యాలకు తెలపాల న్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవాలని రీసర్వే కార్యకలాపాలను సజా వుగా నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు సమస్యలను పరిష్కరించ డానికి రీసర్వే అధికారులకు విస్తృత అధికారాలు మంజూ రు చేయబ డ్డాయన్నారు. రెవెన్యూ రికార్డులలోని లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందని భవిష్యత్ తరా లకు బాగా నిర్మాణాత్మక వ్యవస్థను ఏర్పాటు చేయా ల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ముఖ్యమంత్రి రీసర్వే ప్రాజెక్టుపై తీవ్రంగా దృష్టి సారించారని, ఇది నిజ మైన పరిస్థితులకు అద్దం పట్టే విధంగా ఉండాలని, నిజమైన లబ్ధిదారులకు తగిన గుర్తింపు లభించేలా చూడాలని ఆమె పే ర్కొన్నారు. జవాబుదా రీతనం ప్రస్తుత చట్టాలకు కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతను తెలపాల న్నారు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా చూడా లని అధికారులను కోరారు. క్షేత్ర స్థాయిలో ఎదురైన సవాళ్లను పరిష్కరిస్తామని, అవసరమైతే చట్టపరమైన సవరణ లను పరిశీలిస్తామని ఆమెస్పష్టం చేశారు.ఆధునిక రీసర్వే ప్రయత్నాలలో అధునాతన సాంకేతికత పాత్రను హైలైట్ చేస్తూ, చట్టపర మైన నిబంధనలపై స్పష్టమైన అవగాహన పొం దాలని అధికారులను కోరారు. ఆర్డీవోలు ప్రసంగిస్తూ రీసర్వే విధానం ప్రయోజనాల పై వివరణాత్మక వివరణలు భూ యాజమాన్యాలకు ఇవ్వాలని, రీసర్వే సమ యంలో ప్రజల భౌతిక ఉనికి యొక్క ప్రాముఖ్యతను స్పష్టం గా చెప్పాలని మీ-భూమి వెబ్సైట్లోని రికార్డులను యాక్సెస్ చేసే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని సూచించారు భూ రికార్డుల శుద్ధి ఈ పునః సర్వే ప్రధాన లక్ష్యమన్నారు దీని కోసం సర్వే బృందాలు, జిల్లా కలెక్టర్లు ఇతర జిల్లా స్థాయి అధికారులకు విస్తృతమైన మార్గదర్శకాలు ఉన్నాయ న్నారు భూమి సర్వేను 30 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాల్సి ఉండగా వివిధ కారణాలతో జరగ లేదని అన్నారు. భూసరి హద్దులను స్పష్టంగా స్థాపిం చడానికి తరువాత భూముల యాజమాన్యాన్ని స్పష్టంగా నిర్ధారించడానికి రీసర్వే ఒక వేదికను ఏర్పాటు చేసింద న్నారు దీనివల్ల భూ వివా దాలు చాలా వరకు తగ్గు తాయని,ఆధునికతను వినియోగించి గ్రామాల్లో డ్రోన్లను ఉపయోగించి రీసర్వే జరుగుతోందని, వీటిని నిరం తరం పనిచేసే రిఫరెన్స్ స్టేషన్లు, ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజెస్ తో జోడించి ఓ ఆర్ ఐ అంది న తర్వాత గ్రౌండ్ సర్వే ప్రారం భమవుతుందన్నారు. ప్రతి బృందం తేదీలు సర్వే నంబర్లతో సహా రీసర్వే గురించి సమాచారాన్ని గ్రామస్తులకు తెలియ జేయ డానికి బాధిత ప్రజలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిం చడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింద న్నారు .ప్రైవేట్, వ్యవ సాయ భూములకు కొలతలు వేయా లని తర్వాత మిగిలిన గ్రామా ల్లోనూ రీ సర్వే చేప డతార న్నారు. ఈ మొత్తం ప్రక్రియను నిర్దేశిత సమయం లో పూర్తి చేయాలన్నారు. రైతుల సమ క్షంలో వారి ఆమోదంతోనే రీ సర్వే చేసేందుకు రెవెన్యూ అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు గతంలో సర్వేలో భూముల విస్తీర్ణం తగ్గిందని, హద్దులు మార్చే శారని, హక్కుపత్రాల్లో త ప్పులు దొర్లాయని రైతులు పెద్దసంఖ్యలో వినతులు అం దించారన్నారు. అన్నదాతల ఆవేదనను పరిగణన లోనికి తీసుకున్న ప్రస్తుత ప్రభుత్వం వారికి అవగా హన కల్పించి ఆ తర్వాతే రీ సర్వే చేపట్టా లని జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింద న్నారు. గ్రామాల్లోని వ్యవ సాయ భూముల విస్తీర్ణాన్ని బట్టి సర్వే బృందాల్ని ఏర్పాటు చేయాలన్నారు సర్వే సమయంలో సంబంధిత భూముల యజమానులు అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం పంపుతారని. వారికి అనుకూల తేదీల్లోనే కొలతలు చేపట్టాలన్నారు. భూయ జమానుల సమక్షంలోనే రీసర్వే చేయాలని స్పష్టం చేశారు. హద్దుల విషయంలో సరైన స్పష్టత ఇవ్వాలని సూచించారు. యజమానులు భూమి వద్దకు వచ్చి హద్దులు చూపించేందుకు 3 సార్లు అవకాశం కల్పించాలని తెలిపారు. గతంలో ఉత్ప న్నమైన తప్పులు సరి చేసేందుకే భూములను రీసర్వే చేయనున్నట్లు ప్ర భుత్వం ప్రకటించిందన్నారు.. అంతేకాకుండా తప్పులు సరి చేసేందుకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణ ద్వారా మరొక సారీ లోపాలన్నింటిని గుర్తించి సరిచేసేందుకు పకడ్బందీగా భూముల రీసర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణ యించిందన్నారు.పాస్ బుక్ రూపం కూడా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. ఈ పాస్ పుస్తకంపై రాజముద్ర క్యూర్ కోడితో వస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల కే మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

◆ ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

◆ రంజాన్‌తోఫా పంపిణీలో పాల్గొన్న పలు కార్పొరేటర్లు,మైనార్టీ నేతలు



**నెల్లూరు,మర్చి27, (నవభూమి):** రంజాన్ మాసం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వైసిపి నగర నియోజకవర్గం కార్యాలయంలో పలు కార్పొరేటర్లు, ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సుమారు 250మందికి పైగా మౌజన్లు,ఇమామ్ లకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలో సుమారు 250 మందికి పైగా మౌజన్లు,ఇమామ్ లకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగిందన్నారు.రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తితో ఉపవాసం చేస్తారని.. కఠోర దీక్షతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారని.అల్లా ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు ప్రతి ఒక్కరు ఎంతో సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా నెల్లూరు నగర నియోజకవర్గ మసీదుల్లో అల్లా గురించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఇమామ్ లు,మౌజాన్ లకు రంజాన్ తోఫాలో భాగంగా వస్త్రాలు,పౌష్టికాహారం నగర నియోజకవర్గంలోని ప్రతి మసీదుకు స్వయంగా వెళ్లి అందజేయడం జరుగుతుందన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతి ఎస్సీ, ఎస్టీ బీసీ,మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పలు కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి పలు డివిజన్ల ఇంచార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పలు కార్పొరేటర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## బోదకాలు వ్యాధిగ్రస్తులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి





**దెందులూరు మార్చి 27 నవభూమి** :బోదకాలు వ్యాధిగ్రస్తులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అప్పుడే బోదకాలు మీద ఇతర ఇన్ఫెక్షన్ రాకుండా ఉంటాయని ఏలూరు జిల్లా వైద్య మలేరియా అధికారి సూచించారు స్థానిక ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం కొత్తపేట లో 45 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులకు బోదకాలు క్లీన్ చేసుకోవడానికి మార్బిడిటీ మేనేజ్మెంట్ కిట్స్( ఒక టబ్బు ఒక మగ్గు ఒక టవలు, ఒక సోపు, 2 ఆయింట్మెంట్ ) అందజేశారు ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బోదకాలు మురికి కాలువలో పెరిగే ఆడ క్యూలెక్స్ దోమ కుట్టడం వలన బాధకాల సంక్రమిస్తుందని ఈ బోధ వ్యాధి కాళ్లు, చేతులు, రొమ్ము, మరియు ఇతర అవయావలుకి కూడా రావచ్చుని దీనికి మందులు లేవని పరిశుభ్రత ఒక్కటే మార్గమని సూచించారు వైద్యాధికారి డాక్టర్ శశాంక్ బోధకాలు ఏ విధంగా క్లీన్ చేసుకుని ఆయింట్మెంట్ ఎలా రాసుకోవాలో సోదాహరణంగా చేసి చూపించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు మాట్లాడుతూ బోదకాలు వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఎండలో తిరగరాదని బాధకాలకు ఎక్కువగా చెమట పట్టరాని బాధగాల వ్యాధిగ్రస్తులు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ మార్తమ్మ నాగమల్లేశ్వరరావు హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు ధర్నా

### మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించాలి

### ఎల్లెల్సీకి ఏప్రిల్ ఆఖరి వరకు నీరు విడుదల చేయాలి







**పెద్దకడబూరు-నవభూమి:** పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం స్తానిక మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న మాట్లాడుతూ.సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర ద్వారా ప్రజా సమస్యలను గుర్తించామన్నారు.మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని,ఉపాధిలో పెండింగ్ వేతనాలు విడుదల చేయాలన్నారు.అలాగే తుంగభద్ర డ్యాం నుంచి ఏప్రిల్ ఆఖరి వరకు ఎల్లెల్సీకి నీరు విడుదల చేయాలి అలాగే చిన్నతుంబళంలో ఎస్ఎస్ ట్యాంకు ఏర్పాటు చేసి అన్ని గ్రామాలకు మంచినీరు సరఫరా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోహనుమంతు,దేవదాసు,ఉప్పర ఈరన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ "ఎన్ఆర్ఐకో- ఆర్డినేటర్ "గా ఆలూరు సాంబశివారెడ్డి నియామకం

**అనంత పురం మార్చి 27 నవభూమి** :వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ " ఎన్. ఆర్ ఐ కో-ఆర్డినేటర్" గా మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ని నియమించడం జరిగింది..తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మూడు సంవత్సరాలు పాటు ప్రభుత్వ విద్యా సలహాదారు గా పనిచేసిన అనుభవం ఉంది. గతంలో వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతం కోసం ఆలూరు సాంబశివా రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. విద్యా సలహాదారుగా ఉన్న సమయంలో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఆలూరు సాంబశివారెడ్డి కి ఎన్ఆర్ఐ విభాగ కో ఆర్డినేటర్ గా నియమించినందుకు వైసిపి పార్టీ శ్రేణులు కూడా మాజీ సి ఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# రైతులు నమ్మి బకాయిలు చెల్లిస్తే.. మోసగించిన సొసైటీ ఉద్యోగి




**తణుకు–నవభూమి:** దువ్వ సహకార సంఘం (పీఏసీఎస్) ఉద్యోగి కొప్పిశెట్టి రామ హనుమకుమార్‌పై రైతుల పెట్టుకున్న నమ్మకమే రైతులను నిండా ముంచింది. ప్రతీ అవసరానికి అందుబాటులో ఉంటున్నాడనే నమ్మకంతో గ్రామస్తులు అతన్ని సొసైటీ రాముగా పిలిచేవారు. సొసైటీకి చెల్లిం చవలసిన బకాయిలను రైతులు రాము ఫోన్ పే నంబరు ద్వారా చెల్లించేశారు. రెండేళ్లుగా రైతుల సొసైటీ బకాయిల సొమ్ము వసూలు చేసి సొసై టీకి జమ చేయలేదు. పైగా రైతులకు వాట్సాప్ ద్వారా రసీదులు పంపించాడు. ఈ ఏడాది బకాయిలు చెల్లించేందుకు సొసైటీకి వచ్చిన రైతులకు 2023 నాటి బకాయి ఉందని చెప్పడంతో కంగుతిన్నారు. సొసైటీ సిబ్బందిని పలువురు రైతులు నిలనదీయడంతో రాముకు ఫోన్ పే ద్వారా చెల్లించిన మొత్తం సొసైటీలో నమోదు కాలేదని చెప్పారు. దీనితో మంగళవారం జరిగిన సొసైటీ సర్వసభ్య సమావేశంలో రైతులు అధికారులను నిలదీశారు. సహకార ఉద్యోగిని రైతులు అతిగా నమ్మడం కారణంగానే ఎక్కవగా మోసం జరిగినట్లు పేర్కొన్నారు. కొందరు రైతు లు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదని తెలిసింది. ఎంత మంది రైతుల నుంచి ఫోన్ పే ద్వారా సొమ్ములు తీసుకున్నారో లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని రైతులను పర్సన్ ఇన్‌చార్జి పి.వెంకటేశ్వరరావు కోరారు. ఫిర్యాదుల మేరకు రూ. 14.22 లక్షలు అతడికి చెల్లించినట్లు తేలింది. దీనిపై ఇద్దరి ఫిర్యాదుల ఆధారంగా తణుకు రూరల్ పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మాడుగుల ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన టీ.వి.రాజారాం



**మాడుగుల మార్చి 27 నవభూమి :**మాడుగుల : మండల పరిషత్ ప్రెసిడెంట్ (ఎంపీపీ) గా జేడీ పేట గ్రామానికి చెందిన ఎంపీటీసీ టీ.వి.రాజారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గత ఏడాది ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు రామ దర్మాజ.అందువలన తిగిరి గురువారం ఎంపీపీ పదవికి ఎన్నికలు నిర్వహించారు.మాడుగుల టు ఎంపీటీసీ రామ ధర్మజ రాజారాం పేరుని ఎంపీపీ గా ప్రతిపాదించగా , మాడుగుల వన్ ఎంపీటీసీ విజయలక్ష్మి ప్రతిపాదించారు.దీంతో ఎన్నికల అధికారి పీ.వీరం నాయుడు రాజారాం ను ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.అనంతరం ఎంపీపీ గా రాజారాం తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన జవ్వాది వరహాలు



**మాడుగుల మార్చి 27 నవభూమి :**మాడుగుల : మాడుగుల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా 16 వ వార్డు మెంబర్ జవ్వాది వరహాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గత ఏడాది ఉప సర్పంచ్ పదవికి శ్రీనాథు శ్రీనివాస రావు రాజీనామా చేశారు.అందువలన ఉప సర్పంచ్ పదవికి గురువారం ఎన్నిక నిర్వహించారు.పంచాయితీ వార్డు మెంబర్లు 16 మంది సకాలంలో ఎన్నికకు హాజరై , వరహాలు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారి జీ. రమణి ఉప సర్పంచ్ గా ప్రకటిస్తూ ఎన్నికల నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎడ్ల కళావతి , పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మూర్తి బాబు , వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేజే పురం ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గోవింద రాజులు



**మాడుగుల మార్చి 27 నవభూమి :**మాడుగుల : మండలం లోని కేజే పురం గ్రామ సర్పంచ్ గా సూరిశెట్టి గోవింద రాజులు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉప సర్పంచ్ రాజీనామా చేయడంతో ఉప సర్పంచ్ పదవికి గురువారం ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నిక లో సూరిశెట్టి గోవింద రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి హెచ్. భానోజీ రావు ఆధ్వర్యం లో పంచాయితీ పరిధిలో 14 మంది వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో గోవింద రాజులు పేరును ఉప సర్పంచ్ గా ప్రతిపాదించారు.దీంతో అతడిని ఉప సర్పంచ్ గా ప్రకటిస్తూ ఎన్నికల ధ్రువ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలపై తనిఖీలు చేసిన రవాణా శాఖ అధికారులు

**దెందులూరు మార్చి 27 నవభూమి :**ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ ఆదేశాల మేరకు వాహన తనిఖీ అధికారులు బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు కలపర్రు టోల్ ప్లాజా వద్ద ప్రైవేట్ కాంట్రాక్టు బస్సుల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా ఉల్లంఘనలు అతిక్రమించిన 46 కాంట్రాక్టు బస్సులపై కేసులు నమోదు చేసి రూ. 1.13 లక్షలు అపరాధ రుసుము విడిచినట్లు డిటిసి షేక్ కరీమ్ తెలిపారు. రహదారి భద్రతలో భాగముగా డ్రైవర్లకు పేస్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించి, వారికి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ విరామ సమయములో డ్రైవర్లు తప్పకుండా విశ్రాంతి తీసుకోవాలని డ్రైవర్లకు హితవుపలికారు. ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చడములో డ్రైవర్లదే ముఖ్య భూమిక అని వాహన తనిఖీ అధికారులు డ్రైవర్లకు తెలిపారు. ఈ తనిఖీల్లో వాహన తనిఖీ అధికారులు బి.భీమారావు, ఎన్.డి.విఠల్, ఎస్.బి.శేఖర్, జి.ప్రసాదరావు తదితర అధికారులు పాల్గొన్నారు.




# పిల్లల విషయంలో తల్లీతండ్రులు జాగ్రత్త పడాలి

◆ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి ◆ ఈతకోట గ్రామంలోని జెడ్పిపాఠశాలలో అవగాహన కల్పించిన.


◆ కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్




**రావులపాలెం. మార్చి 28 నవభూమి:** పిల్లల పట్ల తల్లీ తండ్రులు శ్రద్ధ వహించి కంటికి రెప్పలా జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ అన్నారు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో గురువారం నాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావులపాలెం పోలీస్ వారి ఈతకోట గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థుల తల్లీ తండ్రులకు పలు విషయాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ యొక్క సదస్సుకు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులకు తల్లీ తండ్రులకు అవగాహనా కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఫోన్ యాప్ల ఇన్ స్టాగ్రామ్ ఆన్ లైన్లో మోసాలు చేస్తున్న అజ్ఞానవ్యక్తుల వలలో పడకండన్నారు ఇదే పనిగా కొంతమంది వ్యక్తులు అమాయక ప్రజలను మభ్య పెట్టి మోసానికి పాల్పడుతున్నారన్నారు మద్యం గంజాయి మత్తుకు బానిసలవున్నారని ఇటువంటి వ్యక్తులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు పిల్లలు బయటకు వెళ్లి ఏంచేస్తున్నారో తల్లీ తండ్రులు చూసుకుంటూ ఉండాలని కోరారు సెల్ ఫోన్లు చెడు మార్గానికి కాకుండా మంచికి వినియోగించుకోవాలన్నారు విద్యార్థులు అటు మీ జీవితాలు బాగుండాలని కోరుకునే తల్లీ తండ్రుల మాటలను ఇటు భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయల మాటలను గౌరవించాలన్నారు ఆన్ లైన్ గంజాయి క్రికెట్ బెట్టింగ్ ర్యాగింగ్ జూదం నేరాలు వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహనా కల్పించారు అటువంటి వాటికీ ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన ర్యాగింగ్ చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయలన్నారు యువత భవిష్యత్తును నాశనం చేసుకోకుండా డ్రగ్స్ గంజాయిలాంటి వ్యసనాలకుబానిస కాకుండా దూరంగా ఉండాలన్నారు చిన్న వయసులో వారికి మోటార్ బైకులు ఇవ్వరాదన్నారు బండ్ల మీద ప్రయాణించేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే పలు ప్రమాదాలు జరుగుతున్నారన్నారు చూస్తుండగానే కుటుంబలో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం చిన్నభిన్నమైయ్యిపోయి చాలా నష్టపోయిన కుటుంబాలను సందర్భాలను కళ్ల ముందర చూస్తున్నాంమని దీనిపై అవగాహన పెంచుకుని నడుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సిఐ. ఎమ్.శేఖర్ బాబు.ఎస్సై.యన్ రాము. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి కృష్ణారెడ్డి.పాఠశాల చైర్మన్ పిప్పర రమేష్. గ్రామ పెద్దలు. మహిళలు తదితరులు.

### ఆరేళ్లుగా పెండిరగ్ ఉన్న
# ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతలకు కల్పించాలి

◆ ఏపిపిటిడీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు




**బాపట్ల -నవభూమి :** ఆరేళ్లుగా పెండిరగ్‌లో ఉన్న ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతలకు ప్రభుత్వం వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఏపిపిటిడీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఆర్టీసి ఉద్యోగులకు 11వ పిఆర్‌సికి సంబందించిన 24 నెలలు బకాయిలు,డిఏ బకాయిలు,సరండర్ లీవ్ డబ్బులు చెల్లిం చాలన్నారు. పట్టణంలోని ఏపీఎన్జీవో హోంలో జిల్లా కౌన్సిల్ సమావేశంను యూనియన్ అధ్యక్షులు పసుపులేటి చిరంజీవి అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏపియస్ ఆర్టీసి ఉద్యోగులకు విలీనం జరిగిన అనంతరం ప్రభుత్వ ఉద్యోగులకు,ఆర్టీసి ఉద్యోగులకు పదోన్నతలు ఇచ్చేందుకు పనిష్ మెంట్లు విషయంలో చిన్నచిన్న ఇబ్బందులు ఉన్నాయన్నారు.వీటిపై అనుమతులు కోరుతూ ఏపి పిటిడి కమీషనర్ ద్వారకాతిరుమలరావు పంపిన కేసు అటార్నీ జర్నల్ వద్ద న్యాయసలహా కోసం వెళ్లి పెండిరగులో ఉన్నందున ప్రభుత్వం పెద్దలు చొరవ తీసుకొని పదోన్నతలుకు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు ఇవ్వాలని తెలిపారు.మార్చి నెలాఖరులోగా పదోన్నతలకు గ్రీన్ సిగ్నల్ రాకపోతే సుమారు 3000 మంది పదోన్నతలు కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులలో ఉన్న ఆందోళణ దృష్టా ఏప్రిల్ మొదటి వారంలో ఉద్యమం బాట పట్టాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధితిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ కూటమి నాయకత్వం ఎన్నికలకు ముందు ఎన్నికల మ్యాన్ ఫేస్టోలో ఇచ్చిన హామి మేరకు ఎన్నికలు అనంతరం ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామి మేరకు వెంటనే 12వ పిఆర్‌సికి కమీషన్‌ను వేసి ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగులకు బకాయి పడ్డ 11వ పిఆర్‌సికి బకాయిలు,డిఏ బకాలు,పెండిరగు డిఏలు దశలు వారిగా చెల్లించేలా చూడాలని దామోదరరావు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఇ.యు రాష్ట్ర ఆర్గన్జెజింగు కార్యదర్శి బి.టి.వల్లి మాట్లాడుతూ ఇ.హెచ్.యస్ వలన ఏఒక్క ఉద్యోగికి ఉపయోగకరంగా లైనందున ఇ.హెచ్.యస్.ద్వారా క్యాష్ లెష్ ట్రీట్ మెంటు జరిగేలా చూడాలని మనవి చేశారు.ఈ సమావేశంలో ఇ.యు నెల్లూరు జోన్ జోనల్ అధ్యక్షులు వాకా రమేష్ మాట్లాడుతూ 2019లో ఇ.యు గుర్తింపు కలంలో ఆర్టీసి ఉద్యోగుల ఉద్యోగ బద్రతకోసం తెచ్చుకున్న సర్యూలర్ నెం 01/2019ను అమలు చేస్తామని ఉన్నతాధికార్లు హామి ఇచ్చినందున క్రీంధిస్థాయి అధికారులు అందరు ఈ సర్క్యూలర్‌ను అమలు పర్చి ఆర్టీసి ఉద్యోగులకు ఉద్యోగబద్రత కల్పించాలని కోరారు.ఈసమావేశంలో ఏపిజెఏసి అమరావతి బాపట్ల జిల్లా చైర్మన్ సురేష్ మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులకు విలీనంకు ముందున్న సౌకర్యాల సాధనకోసం ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి తరుపున కృషిచేస్తామని జిల్లా ఆర్టీసి అధికారులు వైఖరీ ఉద్యోగులను ఇబ్బంది పెట్టేవిదంగా ఉంటే జిల్లా కలేక్టర్ దృష్టికి ఆర్టీసి ఉద్యోగులసమస్యలను తీసుకొని వెళ్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఇ.యు జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో కొంత అధికారులు అవలంబిస్తున్న విధానపైనా,చీరాల డిపోమేనేజర్ అవలంబిస్తున్న విధానాలపై జిల్లా డిపిటిఓకు మెమోరాండం ఇవ్వాలని నిర్ణయించడమైనదని తెలిపారు.ఈసమావేశంలో ఏపిజేఏసి అమరావతి ఉమెనో కమిటి చైర్ పర్సన్ పి.రజని మాట్లాడుతూ ఏపీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చేవిదంగా రెండు సంవత్సరాలు చైల్డుకేర్ లీవ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జోనల్ నాయకులు ఆర్.జాన్ని,కె.యస్.వి. ప్రసాద్,జిల్లా కమిటి సభ్యులు బి.సుజాత,యం.వెంకటేశ్వరితో పాటు నాలుగు డిపోల అధ్యక్ష,కార్యదర్శులు,గ్యారేజ్ నాయకులు జిల్లాలో ఉన్న జిల్లా నాయకులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

### పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడానికి
# అవసరమైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలి





**బాపట్ల – నవభూమి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడానికి అవసరమైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు.ఏప్రిల్ 1వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గురువారం చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడి సందర్శించారు. కొత్త గొల్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి దిగటానికి అనుకూలం హెలిప్యాడ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆర్‌డబి అధికారులను ఆదేశించారు.2వేల మంది ప్రజలు హాజరయ్యే విధంగా కూర్చోవడానికి అనుకూలంగా సభా ప్రాంగణ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచించారు.ప్రజా వేదిక వద్ద జీరో పావర్టీ గురించి రెండు స్టాల్స్‌ని ఏర్పాటు చేయవల సిందిగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సుమారుగా 4 గంటల పాటు కొత్త గొల్లపాలెం గ్రామంలో జరుగుతుందని ఆయన చెప్పారు.ముఖ్యమంత్రి హెలీప్యాడ్ దిగిన అనంతరం ప్రజా ప్రతినిధులను కలుసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.అనంతరం పెన్షన్లు పంపిణీ చేయడానికి లబ్ధిదారుల గృహాలకు ముఖ్యమంత్రి వెళతారని ఆయన చెప్పారు.అనంతరం స్థానికంగా ఉన్న రామాలయం దేవాలయానికి వెళతారని ఆయన చెప్పారు.అనంతరం ప్రజా వేదికకు వెళతారని ముఖ్యమంత్రితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారన్నారు.ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్న తర్వాత తిరిగి హెలిప్యాడ్‌కు వెళతారని ఆయన చెప్పారు.ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులకు కేటాయించి విధులను నిర్వహించాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ముక్తేశ్వరంలో ఉచిత వైద్య శిబిరం



**అయినవిల్లి మార్చి 27 నవభూమి :**అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ముక్తేశ్వరం జిఎంసి బాలయోగి కాలనీ దుర్గమ్మ గుడి వద్ద శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సత్యాల సత్యనారాయణ మెమోరియల్ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మెడ్ యునైటెడ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఆ సొసైటీ చైర్ పర్సన్ సత్యాల అరుణ కిరణ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి,దంత, జనరల్ మెడిసిన్, చిన్న పిల్లల వైద్యనిపుణులు రోగులను ఉచితంగా పరీక్షించి, షుగర్, బిపి, ఇసిజి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని అయినవిల్లి మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు









**దెందులూరు/పోలవరం, మార్చి , 27 నవభూమి :**పోలవరం ప్రాజెక్ట్ వ నుల ను వ రిశీలించేందుకు గురువారం పోలవరం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కు రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. గురువారం మధ్యాహ్నం 12.10 ని. లకు హెలికాప్టర్ ద్వారా పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ఏరియల్ సర్వే ద్వారా ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రికి కి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, పితాని సత్యనారాయణ,సొంగా రోషన్ కుమార్, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, ప్రభృతులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

## 50డివిజన్లు, 4పంచాయతీల్లో.. టీడీపీ జెండా ఎగరాలి

**పార్టీ శ్రేణులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు**

**పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి భారీగా సన్నాహకాలు**



**అనంతపురం మార్చి 27 నవభూమి :**అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున టీడీపీ జెండా ఎగరాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఉన్న నేపథ్యంలో విదేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి..అర్బన్ లోని టీడీపీ ముఖ్య నేతలతో ఆయన ఫోన్ లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కావడంతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. 50డివిజన్లు, నాలుగు పంచాయతీల టిడిపి నాయకులు ఈ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి చోట టీడీపీ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో పార్టీలోని కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. దేశ రాజకీయాల్లో టీడీపీకి ఉన్నంత కార్యకర్తల బలం మరే పార్టీకి లేదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజంలో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడిందన్నారు. ఆవిర్భావ దినోత్సవం రోజున నిర్వహించే కార్యక్రమాల్లో అనంతపురం అర్బన్ నియోజవర్గం రాష్ట్రంలో హైలెట్ గా నిలవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు...

## రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని.. ఒకరు మృతి



మేదరమెట్ల, మార్చి 27 (నవ భూమి) మేదరమెట్ల గ్రామంలో జాతీయ రహదారి నందు గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం చెల్ల చెదురు గా గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. అయితే ఈ మృతదేహం ఎవరిది ఏదైనా వాహనం ఢీ కొట్టిందా అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాద స్థలాన్ని ఎస్సై మహమ్మద్ రఫీ పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి భిక్షాటన వ్యక్తిగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవ సభ

**బాపట్ల, మార్చి 27 (నవభూమి) :**1961లో వియన్నాలో జరిగిన ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ వారి 9వ ప్రపంచ కాంగ్రెస్ లో మార్చి 27వ తేదీని "ప్రపంచ రంగస్థల దినోత్సవం" గా ప్రకటించాలని నిర్ణయించారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయం లో జరిగిన ప్రపంచ రంగస్థల దినోత్సవ సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. రంగస్థల అభ్యున్నతికి ప్రతి సంవత్సరం మార్చి 27వ తారీకు రంగస్థల దినోత్సవం గా నిర్వహిస్తున్నారని అన్నారు .ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ రంగస్థల, లఘు చిత్ర మరియు సినిమా నటులు షేక్ సయిద్ పీర్ మాట్లాడుతూ 64 కళలలో నటన ఒక ప్రధాన కళ అని అన్నారు. బాపట్ల కు చెందిన కొర్రపాటి గంగాధరరావు పి ఎల్ నారాయణ ,కే ఎస్ టి శాయి, రామ్ కుమార్ తదితరులు ఆంధ్ర రంగస్థల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ రంగస్థల ప్రదర్శనల ద్వారా నేను అచ్చ తెలుగు నేర్చుకున్నాను అని నారాయణ రెడ్డి గారు అనటం రంగస్థలం యొక్క ఔన్నత్యానికి ప్రతీక అని తెలియజేశారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ రంగస్థలం మనిషికి వినోదంతో పాటు విజ్ఞానాన్ని కూడా




ప్రసాదిస్తుందన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శ్యామ్యూల్ మాట్లాడుతూ "కావ్యేషు రమ్యం నాటకం" అన్నారని సాహిత్యంలో నాటకానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు .ఈ సభలో ఆదం షఫీ ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాస రావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగ నివారణపై అవగాహన కార్యక్రమం



**దెందులూరుమార్చి 27 నవభూమి :**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం పెద్ద సమస్యగా తయారైందన్నారు. ఈ సమస్యపై విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ప్రభుత్వ ఆదేశానుసారం ఈగల్ క్లబ్ ను స్థాపించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఈగల్ సెల్ జిల్లా ఇన్చార్జ్ బి ఉదయభాస్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి పునాదిగా ఈగల్ క్లబ్ ను పేర్కొన్నారు. ముందుగా విద్యార్థులు ఈ దుర్వ్యసనాలకు లోనవడం వల్ల కలిగే ఇబ్బందులను,కష్టనష్టాలను వివరించారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా జరిగే నష్టాలను పేర్కొన్నారు. అవగాహన అన్ని సమస్యలకు పరిష్కారం అని చెప్పారు. సమాజంలో ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియజేయవలసిందిగా పేర్కొన్నారు .కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కే అజయ్ కుమార్,ఈగల్ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ వి వెంకట్రావు, ఎస్ పరమేశ, అధ్యాపకులు డాక్టర్ ఎం రాంబాబు,కే రమేష్,టీవీఎస్ పద్మావతి,డాక్టర్ విజయ కుమార్, డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ,ఎస్ సుస్యలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

### కుటుంబానికి న్యాయం చేయాలి

### క్రైస్తవ ఐక్య సంఘాల డిమాండ్



**అమలాపురం మార్చి 27.. నవభూమి :**పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కుటుంబానికి న్యాయంచేయాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేసాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మైనారిటీ లమీద క్రైస్తవులు మీద అల్పసంఖ్యాక వర్గాలపై దాడులు పెరిగి పోయా యని వీటికి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు . ప్రవీణ్ పగడాల మృతి అనుమానాస్పదంగావుందని సక్రమంగా దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసారు. అంబెద్కర్ కోనసీమ జిల్లా నలు మూలలకు చెందిన క్రైస్తవులు అమలాపురం గడియారం స్థంభం సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బారీ ర్యాలి నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్న చేపట్టారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేసారు. ఈకార్యక్రమంలో జిల్లాలో అన్ని శాఖలకు చెందిన క్రైస్తవులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా వివిధ పార్టీలుకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన ఒంగోలు కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ బిఆర్‌గౌస్



**ఒంగోలు, మార్చి 27 (నవభూమి):**పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ బిఆర్ గౌస్ మరియు వారి మిత్ర బృందం అయినటువంటి ఫజురుల్ల, కరీముల్లాల ఆధ్వర్యంలో స్థానిక గోపాల్ నగరం మూడో లైన్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ సమస్త మానవాళి సేవా, త్యాగం, దాన గుణాలను కలిగి ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్ష చేసి, ఈ నెల అంతా దానధర్మాలు చేస్తూ గడుపుతారని, ఈ సందర్భంగా వారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్దండి మల్లికార్జున రావు, షేక్ పజిలుల్లా, ఉంగరాల శ్రీనివాసరావు, రాయపాటి గిడియోను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని కలిసిన మునిసిపల్ కమిషనర్



**బాపట్ల -నవభూమి:** బాపట్ల పట్టణంకు ఓ ప్రైవేటు కార్యక్రమము నిమిత్తం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుని హెూటల్ గౌతమ్ గ్రాండ్‌లో మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజవాది పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**బాపట్ల -నవభూమి :** సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు శుభాకాంక్షలతో స్థానిక జిబిసి రోడ్‌లోని సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయం దగ్గర సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేద శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు. మేధ కాలేజ్ ప్రాంగణం పాదచారులు ప్రయాణికులు మొదల్కైన వారికి చల్లని మంచి నీటిని ఉచితంగా సరఫరా చేసే చలి వేంద్రం ఏర్పాటు చేయబడినది తెలిపారు. స్థానిక సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్‌స్టన్ చలివేంద్రం ప్రారంభిస్తూ వేసవి కాలంలో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజవాది పార్టీ బాపట్ల ప్రజల మన్నన పొందటం చాలా హర్షనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజవాది పార్టీ వ్యవస్థాపకులు ఆధునిక భారతదేశంలో అభిమానులచే నేతాజీ అని పిలిపించుకొనబడడిన కీర్తిశేషులు ములాయం సింగ్ యాదవ్ సోషలిస్ట్ ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నాయకత్వ అడుగుజాడలలో పయనిస్తూ సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు. మంచినీరు కూడా డబ్బు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడిన రోజులలో వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి




చల్లని మంచి నీటిని ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో పెద్దల సహకారంతో వివిధ సామాజిక కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడిరచారు. చలివేంద్రం ప్రారంభ సందర్భంగా తొలిరోజు చల్లని మజ్జిగ సుమారుగా 500 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ మద్దిబోయిన తాతయ్య పిన్నిబోయిన వెంకటేశ్వర్లు బోయిన సూరిబాబు కాండ్రు శరత్ కుమార్ మొర్ల చిన వెంకటేశ్వరరావు కొమ్మన బోయిన ఫణింద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుందర తీరాన తొలి సంకల్పం..

### ◆ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సంతోషం

**బాపట్ల - నవభూమి:**బాపట్ల సూర్యలంక సముద్ర తీర అభివృద్ధికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేసిన కృషి ఫలించింది. శాసనసభ్యుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అసెంబ్లీలో 9 నిమిషాలు మాట్లాడి సూర్యలంక పై సానుకూల స్పందన వచ్చే విధంగా ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి సఫలీకృతులయ్యారు. తొలి సమావేశంలోనే సూర్యలంక సముద్ర తీరాని కి 97 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యేలా చేసిన తొలి ప్రయత్నం లోనే తన సంకల్పాన్ని సాధించుకోగలిగారు. సూర్యలంకకు నిధులు మంజూరు చేయటం తనకెంతో సంతోషం కలిగించిందని నరేంద్ర వర్మ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులను పలకరిస్తూ అద్భుత సుందర మణిహారంగా విరాజిల్లుతున్న సూర్యలంక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనటానికి ఇదొక్కటే బలమైన ఉదాహరణ అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. చీరాల ఓడరేవు నుండి బాపట్ల సూర్యలంక తీరాన్ని కలుపుతూ రహదారి ఆవశ్యకతను తెలియజేస్తూ తాను చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం నుండి సానుకూల



స్పందన వస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. 97 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో బాపట్ల సూర్యలంక అభివృద్ధికి తొలి అడుగు పడిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక పర్యాటక ప్రదేశాలకు మించి బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో పుష్కలమైన వనరులు ఉన్నాయని తెలిపారు. పర్యాటకులకు అందమైన అనుభూతిని కలిగించే ఒక రమణీయ పర్యాటక కేంద్రంగా సూర్య లంకకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం తాను చేసిన ప్రతిపాదనపై వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తూ ప్రకటన చేయటం తన తొలి సంకల్పానికి లభించిన ఒక గొప్ప సంకేతంగా భావిస్తున్నానని నరేంద్ర వర్మ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు





**బాపట్ల - నవభూమి :** జిల్లాలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ పర్చూరు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో గురువారం చినగంజాం మండలం,పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్తగొల్లపాలెం గ్రామంలో పర్యటించారు. హెలిప్యాడ్ స్థలాన్ని,సభా ప్రాంగణాన్ని,పెన్షన్ల పంపిణీ లబ్ధిదారుల గృహాలను, కార్యకర్తలతో సమావేశం నిర్వహించు ప్రదేశాన్ని,విఐపి వాహనాల పార్కింగ్ స్థలాన్ని,కాన్వాయ్ వెళ్ళు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వెంకట మురళి జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడిరచారు. పర్యటనలో భాగంగా వివిధ శాఖ అధికారులు నిర్వహించవలసిన విధులు గురించి దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులకు కేటాయించి విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కొత్తగొల్లపాలెం గ్రామంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూట్ బందోబస్తు విధులు కీలకమన్నారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ నిబద్దతో విధులు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద,సభ ప్రాంగణంలో పటిష్ట బారికెట్స్ ఏర్పాటు చెయ్యాలలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,చీరాల డిఎస్పీ మోయిన్,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు,ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ,ఇంకొల్లు సిఐ రమణయ్య ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


# మతసామరస్యానికి ప్రతీక ముస్లిం మతం





**బాపట్ల - నవభూమి :** మతసామరస్యానికి ప్రతీక ముస్లిం మతం అని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. రంజాన్ పండగను పురస్కరించుకొని గురువారం,సాయంత్రం స్థానిక కాపు కళ్యాణ మండపం లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మతంలో ప్రపంచంలో అందరూ ఒప్పుకునేది సహృద భావమని అన్నారు. అందులో ఎలాంటి వర్గాలు గాని, కులాలు గాని, బేధాలుగాని,తారతమ్యాలు గాని,వ్యత్యాసాలు గాని లేకుండా అందరూ ఒకచోట గుమికూడి ప్రార్థన చేసుకునే సోదర భావంతో ఉంటుందని ఆయన అన్నారు. ముస్లింలు హిందువులతో కలిసిపోయి అన్నదమ్ములుగా జీవిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విభిన్న మతాలు ఉన్నా కలిసిమెలిసి జీవిస్తున్నారని అన్నారు. క్రీస్తు శకం 1750 మొదలుకొని 2025 వ సంవత్సరం వరకు సుమారు 1250 సంవత్సరాలు కలిసి మెలిసి ఉన్నామన్నారు. మనలను ఎవరు విడదీయలేరని ఆయన అన్నారు. మహమ్మద్ ప్రవక్త ముస్లిం మతాన్ని ప్రబోధించారని అన్నారు. ఈ మతం చాలా వేగంగా ప్రపంచాన్ని చుట్టేసిందన్నారు. ఈ మతంలో ఉండే పవిత్రత అటువంటిది అని ఆయన అన్నారు. అన్ని మతాలవారు ఎప్పుడు కలిసి మలిచి సోదరుభావంతో మెలగాలని ఆయన అన్నారు. ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని ఆయన అన్నారు. నెలవంక చూసినప్పటి నుండి ప్రారంభం అయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్ష చేపడతారని ఆయన అన్నారు. సంవత్సరం అంతటా ఏ దానాలు చేయకపోయినా ఉపవాసాలు ఉండకపోయినా రంజాన్ నెలలో మాత్రం ముస్లిం సోదరులు తప్పకుండా ఉపవాసాలు చేస్తారని అన్నారు. రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుండి ముగిసే వరకు ముస్లింలు పగలు నిష్టగా ఉపవాస దీక్షలు పాటిస్తారని ఆయన అన్నారు. తెల్లవారుజామున భోజనం చేసిన తర్వాత ఆరోజు అంతా ఉపవాసం ఉండే భక్తులు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరమిస్తారని ఆయన అన్నారు. తెల్లవారుజామున ఆహారం తీసుకోవడానికి "సహార్ " అని సాయంత్రం ఉపవాస దీక్ష విరమణ తో తీసుకుని ఆహారాన్ని" ఇస్తార్ " అని అంటారన్నారు. ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుని పట్ల నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ రోషన్ జమీర్ భాష, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మకు విశేష పుష్పాలంకరణ



**మామిడికుదురు. మార్చి27. నవభూమి..** మామిడి కుదురు గ్రామంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహెూత్స వాన్ని పురస్కరించుకొని గురువారం పలు రకాల పుష్పాలతో విశేష అలంకరణ చేశారు పలు రకాల బెంగుళూరు పుష్పాలతో చేసిన అలంకరణతో అమ్మవారు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు అమ్మవారు జాతర మహెూత్సవాలు గురువారం నుంచి మంగళవారం వరకు ఆరు రోజులు పాటు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ తెలిపింది జాతర సందర్భంగా ఆలయం వద్ద భారీ విద్యుత్ దీపాలంకరణ సాంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్ర నలుమూలల నుంచి అమ్మవారు భక్తులు మామిడికుదురు గ్రామాలకు విచ్చేసి ఉన్నారు మామిడి కుదురు నూకాలమ్మఅమ్మ వారంటే భక్తులకు విశేష నమ్మకం అనుకున్న కోరికలు తీర్చే అమ్మ శ్రీ నూకాలమ్మ అని ఆ గ్రామంలో ఎవరికీ ఆపద రాకుండా అందరినీ కాచి కాపాడే తల్లి నూకాలమ్మ అని పూర్వం నుంచి భక్తులకు విశేష నమ్మకం పూర్వం ఆ గ్రామ పంచికట్టు పెద్దలు ఆ గ్రామాన్ని ఒకే తాటిపై నిలిపి నూకాలమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా శాంతియుతంగా నడిపే వారిని ఆ సాంప్రదాయాన్ని సంఘ సేవకుడు గ్రామ పెద్ద నైనాల తమ్మయ్య సారధ్యంలో నేటి యువత నడిపించడం చాలా ఆనందదాయకంగా ఉందని భక్తులు కొని యాడారు.

## ఈవీఎం గోడౌన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా



**ఒంగోలు, మార్చి 27 (నవభూమి) :** ఒంగోలు,మామిడిపాలెం భాగ్యనగర్ నందుగల ఈవీఎం గోడౌన్ ను ఈ రోజు ప్రకాశంజిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా , కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒక సారి ఈవీఎం గోడౌన్ పరిశీలన లో బాగంగా ఈ రోజు ప్రకాశం జిల్లా కు సంబందించిన,ఒంగోలు, పాడు, కొండేపి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి , 8 నియోజకవర్గల సంబందించిన ఈవీఎంలు ప్యాడ్స్, కంట్రోల్ యూనిట్స్, బ్యాలేట్ యూనిట్స్ లను గుర్తింపు పొందిన రాజకీయపార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు,గోడౌన్ లోపల పరిస్థితి ని కూడా పరిశీలన చేశారు, ఈవీఎం పెట్టెల పరిస్థితి పరిశీలన చేశారు,, ఈకార్యక్రమంలో,జిల్లా ఎలక్షన్ సెల్ సూపరెంటెండ్,రాజ్యలక్ష్మి పొలిటికల్ పార్టీల తరుపున,వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ రీప్రజెంటీటివ్,టీడీపీ నుండి కోనేటి వెంకటరావు , బీజేపీ దండు శ్రీనివాసరావు ,కాంగ్రెస్.. రసూల్, జనసేన మూలగా రమేష్, మరియి , రాజశేఖర్ రెడ్డి,ఉపేంద్ర, నవీన్ , జిల్లా ఎన్నికల సెల్ అధికారులు పాల్గొన్నారు.

## పెనుకొండలో టిడిపి వైసిపి శ్రేణుల మధ్య ఘర్షణ

### అనంతపురం ఉమ్మడి జిల్లాలో 4 ఎంపీపీ స్థానాలకు ఉప ఎన్నికలు 2 స్థానాల్లో విజయం సాధించిన వైఎస్ఆర్సిపి

**అనంత పురం బ్యూరో మార్చి27 నవభూమి :**స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి నాలుగు సంవత్సరాలు పూర్తి కావడంతో కొన్ని మండలాల్లో మండల అధ్యక్షులు మరణించడంతో ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతోపాటు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో రాయదుర్గం , శ్రీ సత్య సాయి జిల్లాలో రామగిరి, రొద్దం, గాండ్లపెంట ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. రాయదుర్గం నియోజవర్గంలోని కనేకల్లు మండల ఎంపీపీ వైసిపి కైవసం చేసుకుంది. అలాగే రో ద్దం ఎంపీపీ స్థానాన్ని కూడా వైసిపి వారు చేజిక్కించుకున్నారు. అలాగే రామగిరి మండలం ఎంపీపీ స్థానాన్ని దక్కించుకోవడానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ప్రయత్నాలు సాగించారు. ఈ నేపథ్యంలో రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నిక ఉండగా ఇందులో వైసిపి 8 మంది ఎంపీటీసీలు, ఒక ఎంపీటీసీ టిడిపికి ఉండగా తమ ఎంపీటీసీని కిడ్నాప్ చేశారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. దీంతో పెనుకొండ మండల రెవిన్యూ కార్యాలయం వద్ద టిడిపి, వైసిపి వర్గీయులు ఘర్షణకు దిగారు. మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ లు అక్కడే బైటాయించి ధర్నా చేశారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. డి.ఎస్.పి, సిఐలు అందరూ కలిసి ఘర్షణ జరక్కుండా ఇరువురి ఇరువురి వర్గీయులను చదరగొట్టారు. అలాగే గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక గురువారం ఉండగా ఘర్షణ జరగడంతో ఆ ఎంపీపీ ఎన్నిక కూడా వాయిదా వేశారు. రామగిరి, గాండ్ల పెంట మండలాల్లో శుక్రవారం ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు.



నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ శుక్రవారం 28 । మార్చి 2025


# 83 సొసైటీల్లో అందుబాటులో ఆన్‌లైన్ సేవలు



**ఏలూరు-నవభూమి** జిల్లాలోని సహకార సంఘాల్లో లావాదేవీలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఈ మేరకు అధికారులు రికార్డులు అప్‌డేట్ చేసి కంప్యూటరీకరణ వేగ వంతం చేశారు. అధికారుల నిరంతర సమీక్షలు, అవసరమైన సాంకేతిక సహకారంతో ఇప్పటికే 83 సహకార సంఘాల్లో ఆన్‌లైన్ లావాదేవీలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో జనవరి నెలాఖరు నుంచి ఈ కార్యక్రమంలో భాగంగా సంఘాల్లో రికార్డుల అప్‌డేట్ చేయడంలో కొంత జాప్యం చోటు చేసుకుంది. అన్ని సహకార సంఘాల్లో ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించాలని సహకారశాఖ కమిషనర్ అహ్మద్‌బాబు విధించిన గడువు ఈ నెల 7న ముగిసింది. ఉన్నతాధికారుల అనుమతితో మిగిలిన సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ పూర్తి చేయడానికి జిల్లా అధికారులు ముందడగు వేశారు. 15 రోజుల క్రితం చాలా సొసైటీల్లో 50 శాతం కూడా పాత రికార్డులు అప్‌డేట్ కాలేదు. కొన్ని చోట్ల 20 నుంచి 40 శాతం కూడా చేయలేదు. అధికారుల కృషితో ప్రస్తుతం దాదాపు పూర్తయ్యే దశకు వచ్చాయి. సగం సహ కార సంఘాల కంప్యూటరీకరణ పూర్తి కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకా 75 సంఘాలకు పైగా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయడంపైన అధికారులు దృష్టి పెట్టారు.సూపర్ బజార్లు తదితర వ్యాపారాలు సాగుతున్నాయి. సాంకే తికపరంగా ఇక్కడ డేటా అప్‌డేట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం పాత లావాదేవీల డేటా ఎంట్రీలను పూర్తి చేశారు.

## తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులతో సత్ప్రవర్తనతో మెలగాలి


### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, మార్చి 27 : నవభూమి :**తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులతో సత్ప్రవర్తనతో మెలగాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం కుందుర్పి, శెట్టూరు తహసీల్దార్ కార్యాలయాలను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణాలను సరైన విధంగా నిర్వహణ చేయాలని, రికార్డులను సక్రమంగా మెయింటైన్ చేయాలని మరియు కార్యాలయాలకు వచ్చే పిటిషనర్లతో సత్ప్రవర్తనతో ఉండాలని తగిన సూచనలు జారీ చేశారు. ఆయా తహసీల్దార్ కార్యాలయాలకు కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేయాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, ఆహ్లాదకర వాతావరణాన్ని తయారు చేయాలన్నారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ కంబదూరు ఎంపీపీ ఎన్నికల సందర్శన/తనిఖీకి పరిశీలకుడిగా హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆ తరువాత కంబదూరులోని ఎం ఎల్ ఏస్ పాయింట్‌ను జెసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, కుందుర్పి, శెట్టూరు తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

### కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటాం





**కాశినాయన మార్చి 27 ( నవభూమి ) :**కలస పాడు మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కొత్తపల్లి రాజారెడ్డి (42 సం"లు) మంగళవారం రాత్రి పోరుమామిళ్ల కు ద్విచక్ర వాహనం లో వెళుతుండగా శంఖవరం లింగారెడ్డిపల్లి మధ్యలో ఎదురుగా వస్తున్న దీచకొర్వాహనాన్ని ఢీకొని గాయాలయి , మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించి , చికిత్స పొందుతూ బుధవారం ఉదయం చనిపోయినరు. విషయం తెలుసుకున్న బద్వేలు టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చనిపోయిన కుటుంబానికి అన్ని విధాల పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. ఆయన భౌతికయానికి నివాళులు అర్పించారు. వీరికి ఒక అమ్మాయి ఒక అబ్బాయి ఉన్నట్లు సమాచారం ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు సాదనకరి రంతు , పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు

**టెక్కలి-నవభూమి :**రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకను బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు, చీఫ్ సెక్రటరీ విజయానంద్, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆశీర్వదించగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు పలువురు మంత్రులు కేక్ తినిపించి, బొకేలిచ్చి అభినందించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. సీఎం, మంత్రుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపు కోవడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ జన్మ దినం తనకు ప్రత్యేక సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తనను అభిమానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విజయవాడలోని మంత్రి నివాసంలో కూడా భార్య విజయమాధవి, కుటుంబ సభ్యుల సమక్షంలో అచ్చెన్నాయుడు కేక్ కట్ చేశారు.కోటబొ మ్మాళిలో.. వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు 54వ జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు బోయి న రమేష్ ఆధ్వర్యంలో కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు హరివర ప్రసాద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకు లు వెలమల కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, కల్లి నాగయ్యరెడ్డి, కల్లి లక్ష్మణరెడ్డి, దేవాది సింహాద్రి, నంబాళ్ల శ్రీనివాసరావు, కోరాడ గోవింద రావు, సాసుమంతు ఆనందరావు, కోట సంతోష్, కర్రి అప్పారావు తదిత రులు పాల్గొన్నారు.గొల్లూరులో..రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు మండలంలో బుధవారం నిర్వహిం చారు. గొల్లూరులో సర్పంచ్ జీరు రాజేశ్వరి నానిరెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులు, స్థానికులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఆర్గ నైజింగ్ కార్యదర్శి పోలాకి చంద్ర శేఖరరావు పాల్గొన్నారు.



# తవ్వుకుంటాం.. దండుకుంటాం!



**పలాస-నవభూమి :**పలాసలో కంకర, మట్టి మాఫియా మళ్లీ పెరిగిపోతుంది. రాత్రి 11 గంటలైతే చాలు ఎక్స్‌కవేటర్లు, భారీ టిప్పర్లు, ట్రాక్టర్లు.. కంకర, మట్టి కోసం క్యూ కడుతున్నాయి. ఏ ప్రభుత్వం వచ్చినా ఈ మాఫియా తవ్వకాలు యథాతథంగా సాగుతుండడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వం మారినా.. తమ తీరు మారదంటూ అక్రమార్కులు ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతుండడం చర్చనీయాంశం అవుతోంది. పలాసకు సమీపంలో కంబిరిగాం, కేదారిపురం ప్రాంతాల్లో మట్టిని అర్ధరాత్రి వరకూ తవ్వకాలు సాగిస్తున్నారు. పొలాల దిగువన ఇండియన్ ఆయిల్ కంపెనీ(ఐఓసీ)కి చెందిన పైపులైన్లు ఉండడంతో ఆ ప్రాంతంలో తవ్వకాలు నిషేధం. కానీ మాఫియా యథేచ్ఛగా టన్నుల కొద్దీ మట్టిని తవ్వేస్తోంది. రెండు రోజులుగా తవ్వకాలు జోరందుకోవడంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఐఓసీ అధికారులు కూడా తమ పైపులైన్లకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందంటూ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం మట్టి మాఫియా ఆగడాలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతోంది. ట్రిప్పర్‌లో 30 టన్నుల వరకూ మట్టిని లోడ్ చేస్తున్నారు. ఇలా రోజుకు పది నుంచి 15 ట్రిప్పర్ల మట్టి తరలిపోతుంది. ఇటుకల తయారీ, పునాదుల్లో నింపేందుకు దీన్ని వినియోగిస్తున్నారు. పలాస-కాశీబుగ్గకు చెందిన ఓ వ్యక్తి ఇటుకల బట్టీలకు మట్టిని సరఫరా చేసేందుకు కాంట్రాక్ట్ తీసుకున్నాడు. ఒక్కో టిప్పర్ రూ.15వేల నుంచి రూ.20వేల వరకూ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ ప్రాంతంలో 20కు పైగా ఇటుకబట్టీలు ఉండగా మొత్తం కంబిరిగాం, కేదారిపురం గ్రామాల సరిహద్దుల నుంచే మట్టి రవాణా అవుతోంది.కంకరనూ వదలని అక్రమార్కులు:కంకర తవ్వకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. పద్మనాభపురం కాలనీకి సమీపాన శనీశ్వర ఆలయం వెనుక భాగంలో ఉన్న కంకర కొండంతా ఇప్పటికే సగానికి పైగా తవ్వి సొమ్ము చేసుకున్నారు. 30 సంవత్సరాల కిందట ప్రభుత్వ భూములుగా ఉన్న ఈ స్థలంలో 16 మంది వ్యక్తులకు పట్టాలు ఇచ్చారు. అప్పటి నుంచి ఎటువంటి నిర్మాణాలు చేసుకోలేదు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఉన్న కంకర మొత్తం తవ్వేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ లోడు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకూ అమ్ముతున్నారు. గతంలో ఇక్కడ కంకర తవ్వకాలు జరిగినపుడు అధికారులు అడ్డుకొని కేసులు నమోదు చేయడంతో తవ్వకాలు ఆగిపోయాయి. ప్రస్తుతం ప్రభుత్వం మారి తొమ్మిది నెలలు కావడంతో కంకర, మట్టి మాఫియా సభ్యులు తెగబడుతున్నారు. మాఫియాపై అధికారులకు సోమవారం రాత్రి స్థానిక ప్రజలు ఫోన్ చేసి సమాచారం అందించారు. అర్ధరాత్రి పోలీసుల సహకారం లేకపోవడంతో ఆ ప్రాంతానికి వెళ్లలేకపోయారు. మంగళవారం ఉదయం రెవెన్యూ అధికారుల బృందం వెళ్లి పరిశీలించినపుడు అప్పటికే విలువైన మట్టి, కంకర తరలిపోయింది. రెవెన్యూ, పోలీసు, మైన్స్ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి ఈ మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ వ్యవహారంపై తహసీల్దార్ టి.కళ్యాణచక్రవర్తి వద్ద ప్రస్తావించగా.. కంకర, మట్టి తవ్వకాల విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అక్రమార్కులపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.మూడు టిప్పర్లు, ఎక్స్‌కవేటర్ స్వాధీనం అక్రమంగా మట్టి తవ్వకాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కేదారిపురం, కంబిరిగాం గ్రామాల వద్ద పొలాల్లో మట్టిని తవ్వుతుండగా తహసీల్దార్ టి.కల్యాణచక్రవర్తి ఆధ్వర్యంలో సిబ్బంది, కాశీబుగ్గ పోలీసులు దాడులు చేసి మూడు టిప్పర్లు, ఒక ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి నుంచి రూ.60 వేలు అపరాధ రుసుం వసూలు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. వాహనాలను తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. బుధవారం వాటికి నిబంధల మేరకు అపరాధ రుసుం విధించి విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టకూడదని, దీనిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

# ఇంటర్ కొత్త సిలబస్



**నరసన్నపేట-నవభూమి):** ఇంటర్ విద్యలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. ఈ ఏడాది నుంచి కొత్త విధానం అమలుకు కసరత్తు ముమ్మరం చేసింది. నీట్, జేఈఈ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా సిలబస్‌లో మార్పులు చేసింది. ఈమేరకు 2025-26 విద్యాసంవత్సరం చెందిన సిలబస్, ప్రశ్నపత్రాల కూర్పు, అకాడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేస్తూ ఇంటర్ బోర్డు కార్యదర్శి కృత్తికా శు క్లా ఆదేశాలు జారీ చేశారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి తరగతులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. అకాడమిక్ సంవత్సరంలో 314 రోజులకు గాను 235 రోజులు పనిదినాలు 79 దినాలు సెలవులుగా పరిగణిస్తూ షెడ్యూల్ విడుదల చేశారు.ఏప్రిల్ 24 నుంచి- జూన్ ఒకటో తేదీ వరకు వేసవి సెలవులు. జూన్ 2న కళాశాలలు తెరవనున్నారు. జూలై 17 నుంచి 19 వరకు యూనిట్ -1 పరీక్షలు, ఆగస్టు 18 నుంచి 20 వరకు యూనిట్-2, సెప్టెంబరు 15 నుంచి 20 వరకు క్వార్టర్లీ పరీక్షలు నిర్వహించాలని షెడ్యూల్ విడుదల చేశారు.సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5 వరకు దసరా సెలవులు. అక్టోబరు 22 నుంచి 24 వరకు యూనిట్ -3 పరీక్షలు, నవంబరు 17 నుంచి 22 వరకు అర్ధ సంవత్సర పరీక్షలు, జనవరి 15 నుంచి 20వరకు ప్రీఫైనల్-1 పరీక్షలు నిర్వహిస్తారు.జనవరి 10 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు. జనవరి 21 నుంచి 28 వరకు ప్రీఫైనల్-2 పరీక్షలు నిర్వహిస్తారు. ఫిబ్రవరిలో ప్రాక్టికల్స్, ఫిబ్రవరి-మార్చిలో థియరీ పరీక్షలు నిర్వహించి.. మార్చి 18న ఇంటర్ అకాడమిక్ ఇయర్ ముగుస్తుంది.సిలబస్ ఇలా..గతంలో గణితం-ఏ, బీ రెండు పేపర్లు ఉండగా.. ఈఏడాది నుంచి ఒకే పేపర్‌గా మార్పు చేశారు. మొత్తం 14 యూనిట్లుగా విభజించారు. ఫిజిక్స్‌లో 14 యూనిట్లు, కెమిస్ట్రీలో 9 యూనిట్లు సిలబస్ పొందుపరిచారు. ఇక బోటనీ, జువాలజీలను కలిపి బయాలజీగా మొత్తంగా ఏడు యూనిట్లు, 19 చాప్టర్లను రూపొందించారు. ఇందులో బోటనీ నాలుగు యూనిట్స్‌లో 10 చాప్టర్లు, జువాలజీలో 3 యూనిట్లు 9 చాప్టర్లు ఉంటాయి. సివిక్స్‌లో 12 చాప్టర్లు, హిస్టరీ 12 చాప్టర్లు, ఎకానమిక్స్ 9 చాప్టర్లు, కామర్స్‌లో థియరీలో మూడు యూనిట్లు, అకౌంటింగ్‌లో 5యూనిట్లు ఉన్నాయి. అలాగే కొత్తగా తెలుగు, ఇంగ్లిషు, సంస్కృతం , హిందీ తదితర సబ్జెక్టుల సిలబస్‌ను విడుదల చేశారు.ప్రశ్నల కూర్పులో మార్పుఈ ఏడాది నుంచి ప్రశ్నపత్రాల కూర్పులో మార్పు చేశారు. గణితంలో ఒక మార్కు ప్రశ్నలు 12, రెండు మార్కులు ప్రశ్నలు 10, నాలుగు మార్కులు ప్రశ్నలు ఏడు, 8 మార్కులు ప్రశ్నలు 5 రాయాల్సి ఉంటుంది. నాలుగు, 8 మార్కులు ప్రశ్నలకు చాయిస్ ఇచ్చారు. ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీలో ఒక మార్కు ప్రశ్నలు తొమ్మిది, రెండు మార్కుల ప్రశ్నలు 14, నాలుగు మార్కుల ప్రశ్నలు ఎనిమిది, ఎనిమిది మార్కులు ప్రశ్నలు రెండు రాయాలి. ఇక్కడ కూడా నాలుగు, 8 మార్కు ప్రశ్నలకు మాత్రమే చాయిస్ ఇచ్చారు.బయాలజీలో బోటనీకు 43 మార్కులు, జువాలజీకు 42 మార్కులు కేటాయించారు. ఒక మార్కు ప్రశ్నలు 9, రెండు మార్కులు ప్రశ్నలు 14, నాలుగు మార్కులు ప్రశ్నలు 4, ఎనిమిది మార్కుల ప్రశ్నలు రెండు కేటాయించారు. అలాగే హిస్టరీ, సివిక్స్, ఎకనామిక్స్‌కు ఒక మార్కు ప్రశ్నలు 10, రెండు మార్కు ప్రశ్నలు 20 ఇస్తారు 15 ప్రశ్నలు రాయాలి. నాలుగు మార్కుల ప్రశ్నలు 14 ఇస్తారు 9 రాయాలి. ఎనిమిది మార్కుల ప్రశ్నలు ఐదు ఇస్తారు.. మూడు రాయాల్సి ఉంటుంది.కామర్స్‌లో ఒక మార్కు ప్రశ్నలు 8, రెండు మార్కుల ప్రశ్నలు 20 ఇస్తారు.. 14 రాయాలి. నాలుగు మార్కులు ప్రశ్నలు పది ఇస్తారు.. నాలుగు రాయాల్సి ఉంటుంది. ఏనిమిది మార్కుల ప్రశ్నలు 5 ఇస్తారు మూడు రాయాలి. 16 మార్కులకు అకౌంటింగ్ నుంచి ఒక ప్రశ్న వస్తుంది. దీనికి చాయిస్ లేదు. ఇంగ్లిషులో అర మార్కు, ఒక మార్కు, రెండు మార్కు, ఐదు మార్కులు, ఎనిమిది మార్కుల ప్రశ్నలు, గ్లామర్, బిట్స్ ఇస్తారు. తెలుగు, హిందీ, సంస్కృతం, ఊర్దూ ప్రశ్నపత్రాలు కూర్పు చేయాల్సి ఉంది.

## బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కె.అవినాష్

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ కు 2025-26 సంవత్సరమునకు గురువారం జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.అధ్యక్షులు కె.అవినాష్,ఉపాధ్యక్షులు కె. రవి, ప్రధాన కార్యదర్శి సి. హెచ్ రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ ఎమ్. శ్యామలా దేవి, కోశాధికారి బి. చిరంజీవి మార్కండేయులు, మహిళా న్యాయవాది ప్రతినిధి జి. సువర్ణ నాగమోహినిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారిగా సీనియర్ న్యాయవాది య లవల నరేష్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఐ. రామాంజనేయులు వ్యవహరించారు. ఎన్నికలను ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్య ప్రసాద్ పర్యవేక్షించారు. ఎన్నికైన అభ్యర్థులను బార్ అసోసియేషన్ సభ్యులు పుష్ప గుచ్ఛాలతో అభినందించారు.



## బేర్ వేషం వేసుకున్న వ్యక్తికి కౌన్సెలింగ్ ఇచ్చిన సీఐ రాంబాబు




**బాపట్ల - నవభూమి :** టెడ్డి బేర్ వేషం వేసుకొని కొందరు సూర్యలంక బీచ్ రోడ్,బాపట్ల టోన్‌లోని ప్రధాన రహదారులలో తిరుగుతూ పబ్లిక్‌ని ఇబ్బందికి గురి చేస్తున్నారని,స్టూడెంట్స్‌ని ఇబ్బంది గురి చేస్తున్నా వారిపై కంప్లైంట్ వచ్చిందని బాపట్ల టౌన్ సీఐ రాంబాబు తెలిపారు. ఎంక్వయిరీ చేసి టెడ్డీబేర్ వేసే వ్యక్తిని ఆ వ్యక్తిని వీడియో తీసే వ్యక్తిని ఇద్దరిని,సీఐ విచారించగా వారికి యూట్యూబ్ ఛానల్ ఉన్నదని,అవేర్నెస్ కోసం వీడియోస్ తీసి అప్లోడ్ చేస్తామని తెలిపారన్నారు.వారి పేరెంట్స్‌ని పిలిపించి వారి సమక్షంలో ఈ విధంగా చేయటం తప్పని,ఏద్కైనా ప్రైవేట్ ఫంక్షన్‌లో ఇటువంటి కార్యక్రమాలు చేసుకోమని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

## వైసిపి మహిళా కార్యకర్తకు తోపుడు బండి అందజేసిన షేక్ మహబూబ్ బాషా





**నెల్లూరు,మర్చి 26, (నవభూమి):** :నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర 52వ డివిజన్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో వైసీపీ మహిళా కార్యకర్తకు తోపుడు బండిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 52వ డివిజన్ మాహిళా కార్యకర్తకు జీవనాధారంగా, పార్టీనీ నమ్ముకున్న మహిళకు తోపుడు బండిని అందజేయడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ కందుకూరు రమేష్,మూసా,అజ్ము, వెంకటేశ్వర్లు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పర్చూరు, మార్చి 27 (నవభూమి)** పర్చూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గురువారం అమరావతిలో మంత్రి అచ్చెమ్మ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి జ్ఞాపికను అందజేసి ప్రసాదాన్ని అందించారు. ఏప్రిల్ ఒకటవ తేదీన నియోజకవర్గానికి పెన్షన్ల పంపిణీ ప్రక్రియ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొంటున్న సందర్భంగా ఏర్పాటు గురించి మంత్రి ఏలూరు సాంబశివరావు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ల పంపిణీ పక్రియకు అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏలూరి సాంబశివరావు చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.

## కోవూరు మండలం వైసిపి ఎస్టి సెల్ అధ్యక్షులుగా కవరగిరి ప్రసాద్



**కోవూరు,మర్చి 27, (నవభూమి):** :కోవూరు మండలం వైసిపి ఎస్టి సెల్ అధ్యక్షులుగా రెండవసారి కవరగిరి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండవసారి కోవూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షు లుగా తనను నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి,కి,మాజీ మంత్రి,రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటుపడతానని.. గిరిజనుల సమస్యలపై పోరాడుతానని తెలియజేశారు.

## ఈకేవైసీ గడువు పొడిగించండి : సీపీఐ

**ముదిగుబ్బ-నవభూమి** రేషన కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవడానికి గడువును ప్రభుత్వం మరోనెల పొడిగించాలని సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేసిన ఆయన మాట్లాడారు. రేషన కార్డుదారులు ఈ నెల లోపల ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో కార్డుదారులు సకాలంలో ఈకేవైసీ చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేషన కార్డుదారులు ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాల్లో ఉంటున్న కూలీలు, వివిధ కాలేజీల్లో చదువుతున్న విధ్యార్థులు సకాలంలో తమ స్వగ్రామాలకు వచ్చి ఈకేవైసీ చేయించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. మరో నెల పాటు గడువును పెంచి రేషన కార్డుదారులందరు ఈకేవైసీ చేయించుకునే అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో రేషన కార్డుదారులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట సీపీఐ నాయకులు తిప్పయ్య, డాబా రామకృష్ణ, గంగిరెడ్డిపల్లి నాయుడు, వెంకటరాముడు, ఈశ్వర నాయక్, ఆటో కృష్ణ ఉన్నారు.

